ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక (సా. అ.భా) శాఖ – ఆంధ్ర ప్రదేశ్ అధికారిక భాషా సంఘం అధ్యక్షుల వారి కార్యాలయమునకు అద్దె చెల్లింపు - ఉత్తర్వులు – జారీ చేయబడినవి.

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక (సా. అ.భా) శాఖ

జి.ఓ.ఆర్.టి. సంఖ్య.153 తేది:12.07.2023

క్రింది వాటిని పరిశీలించండి:

1) జి.ఓ.ఎమ్.ఎస్.సంఖ్య.25, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (సా.అ.భా) శాఖ, తేది: 28.10.2022.
2) సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, విజయవాడ, లేఖ సంఖ్య. ఎ1/292/2023 , తేది :12.06.2023

ఉత్తరువు :

పైన ఒకటవ పరిగణన పత్రం ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా శ్రీ పి.విజయబాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడమైనది.

2. పై రెండవ పరిగణన పత్రం ప్రకారం, సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, విజయవాడ వారు తెలియపరిచినది ఏమనగా, ఫ్లాట్ నెం.201, ప్రైమ్ హిల్‌క్రెస్ట్ అపార్ట్‌మెంట్స్, DGP ఆఫీస్ దగ్గర, వడ్డేశ్వరం గ్రామం, తాడేపల్లి, మంగళగిరి మునిసిపల్ కార్పొరేషన్‌లో నెలకొల్పబడిన ఆంధ్ర ప్రదేశ్ అధికారిక భాషా సంఘం అధ్యక్షుల వారి కార్యాలయమునకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2650 చ.అడుగుల నికర వినియోగించదగిన ప్రాంతం కోసం అద్దె. ప్రతి చ.అ@ రూ.20/- చొప్పున నెలకు రూ.53,000/- (రూ. యాభై మూడు వేలు మాత్రమే) వర్తిస్తుంది అని తెలియపరచినారు.

3. ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించిన తరువాత, ప్రభుత్వం వారు ఫ్లాట్ నెం.201, ప్రైమ్ హిల్‌క్రెస్ట్ అపార్ట్‌మెంట్స్, DGP ఆఫీస్ దగ్గర, వడ్డేశ్వరం గ్రామం, తాడేపల్లి, మంగళగిరి మునిసిపల్ కార్పొరేషన్‌లో నెలకొల్పబడిన ఆంధ్ర ప్రదేశ్ అధికారిక భాషా సంఘం అధ్యక్షుల వారి కార్యాలయమునకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2650 చ.అడుగుల నికర వినియోగించదగిన ప్రాంతం కోసం అద్దె ప్రతి చదరపు అడుగు @ రూ.20/- చొప్పున నెలకు రూ.53,000/- (రూ. యాభై మూడు వేలు మాత్రమే) గా నిర్ణయించడం జరిగింది.

4. సంచాలకులు, భాషా మరియు సాంస్కృతిక శాఖ, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ తదనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటారు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీద జారీచేయడమైనది)

రజత్ భార్గవ

ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి

టు

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, విజయవాడ.

ఆర్థిక (ఆర్థిక - ఖర్చులు) శాఖ, సచివాలయం

నకలు :-

గౌరవ మంత్రివర్యుల వ్యక్తిగత కార్యదర్శులందరికి.

ప్రభుత్వ **ప్రత్యేక** ముఖ్య కార్యదర్శి గారి వ్యక్తిగత కార్యదర్శి,

యువజన అభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ.

ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘము అధ్యక్షులు వారి అదనపు వ్యక్తిగత కార్యదర్శి.

// ఉత్తర్వుల మేరకు :: జారీచేయడమైనది //

ఉ.వి.సురేష్

విభాగాధికారి